## తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
శనివారం | 15 మార్చి 2025 | పేజీలు 8

### ఎలక్ట్రానిక్ కాటాల్లో...
# రేషన్ డీలర్ల చేతివాటం



- ఐదు కేజీల బియ్యానికి నాలుగు కేజీలే
- రేషన్ దుకాణాల తనిఖీలకు అధికారుల పర్యవేక్షణ కరువు
- 90 శాతం దుకాణాల్లో అక్రమాలు
- దుకాణాల వద్ద ప్రజలు పరేషన్
- అవినీతి ముడుపులతో సరి
- బ్లాక్ మార్కెట్‌కు తరలి పోతున్న రేషన్ బియ్యం
- తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా అధికారుల తీరు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల పరిధిలోని దాదాపు 70కి పైగా దుకాణాలు ఉన్నాయి. 90 శాతం పైగా రేషన్ దుకాణాల్లో అనేక అక్రమాలు జరుగు తున్నాయి. ఈ విషయం సంబంధిత అధికారులు కూడా బాగా తెలుసు. ప్రభుత్వం రేషన్ ఇచ్చేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది వీటి లో కొన్ని వాహనాలు ఎప్పుడో మూలన పడ్డాయి. పనిచేస్తున్న వాహనాల ద్వారా బియ్యము ఇతర సరుకులు పంపిణీ జరుగు తున్నప్పటికీ వాటిలో అధిక భాగం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు కూడా ప్రవేట్ సంభాషణలో అంగీక రిస్తున్నారు. నెలవారి ముడుపులకు అలవాటుపడ్డ కొందరు అధికారులు కొంత మంది సిబ్బంది కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు కూడా లేవు. ఫిర్యాదులు వస్తే రేషన్ షాపులు తనిఖీలు చేస్తామని వితండ వాదాన్ని అధికారులు వినిపిస్తున్నారు. మొదటి నుంచి వీరి వ్యవహారం ఇలాగే ఉంది. రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్ర మాలు అన్ని ఇన్ని కావు. ప్రతి సరుకులో కోత విధిస్తున్నారు. ముఖ్యంగా బియ్యం విషయంలో కేజీ నుండి మూడు కేజీల వరకు తగ్గించి బ్లాక్‌మార్కెట్ కు పంపుతు న్నారు. ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు అధికారులకు బాగా తెలుసు కానీ వారిస్తున్న ముడుపులు వారి వేతులు కట్టేస్తున్నాయి. కొంతమంది రేషన్ దుకాణా ల వారితో బాధ్యత కలిగిన సిబ్బందికి విడదీయరాని సంబంధాలు ఉన్నాయి. ఇది కూడా ఎవరు కాదనలేని నిజం బ్లాక్ మార్కెట్ చేసేవారు. విలాసవంతమైన వాహ నాల్లో తిరుగుతూ నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలువిలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తూ కేవలం కార్యాలయాల కు సరి మితమయ్యారు. ఇది కూడా ఎవరు కూడా కాదనలేని పచ్చి నిజం. విలాస వసంతమైన వాహనాలు

మిగతా 8లో

> పేద ప్రజలు ఆకలితో ఉండకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ ఉచిత రేషన్ బియ్యం పథకం. కానీ ఈ పథకం కొందరికి రేషన్ డీలర్లకు మాత్రం వరంగా మారుతోంది. రేషన్ దుకాణాల తనిఖీలకు రెవెన్యూ అధికారులు మంగళం పాడారా ? వారి వ్యవహారం చూస్తుంటే అవుననే సమాధానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

### శ్రీచైతన్య కఠినత్వం...
# సెలవు దినాల్లో తరగతులు

- పట్టించుకోని ఎంఈఓ
- శృతి మించుతున్న ఆగడాలు
- తల్లిదండ్రులపై విరుచుకు పడుతున్న ప్రిన్సిపాల్
- మామూలు మత్తులో తొట్టంబేడు విద్యాశాఖ అధికారులు




**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం లో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఫీజులు కట్టక పోయినా పరీక్షలు రాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులు. విద్యార్థులు తల్లిదండ్రులపై కఠినత్వం చూపిస్తూ వ్యవహరిస్తున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం చైతన్య విద్యా సంస్థలు మూడవ బ్రాంచ్ తొట్టంబేడు మండల పరిధిలో ఉంది. ఈ పాఠశాలలో ఐదవ తరగతి వరకు అనుమతి ఉన్న గతంలో ఏడవ తరగతి వరకు విద్యార్థులను అనుమతిస్తూ వస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధి కారులు శ్రీ చైతన్య బ్రాంచ్-3 పాఠశాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గతంలో ఉన్న ప్రిన్సిపాల్‌కు వార్నింగ్ ఇచ్చారు. ప్రస్తుతం ఐదో తరగతి వరకే అనుమతి ఉన్న ఏడో తరగతి వరకు నడుపుతూ ఫీజులు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులను అవమాన పరుస్తూ మాట్లాడడం గమనించదగ్గ విషయం ఏ కార్పొరేట్ పాఠశాలలను ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. అయితే శ్రీచైతన్య పాఠశాల లో మాత్రం ఈ సంఘటనలు పునరావృత్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు ఆదేశాలను లెక్క చేయకుండా ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నాడంతో వారి ఆటలు కొనసాగుతున్నాయి. శ్రీకాళహస్తి, తొట్టంబేడు ఎంఈఓలు

మిగతా 2లో

### ఎర్రచందనం రక్షణపై
## ఎన్‌బీఏ అంతర్గత సమావేశం

8 లో

## దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం

### రాస్ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో వేదాంతపురం ఏరియాలోని నిశాల్ కన్వెన్షన్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. సుమారు 1500 మంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్న కార్యక్రమంలో సామూహిక సీమంతం వైభవంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురును ఆ కొట్టుకున్నది. ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి

మిగతా 2లో






### రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (శనివారం)
సెహరి : 5.05 (ఆదివారం)

## మోహిని అవతారంలో అళఘునాధస్వామి



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అళఘు నాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. శుక్రవారం పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. లక్ష్మీ జయంతి సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్య స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం లో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## అభయ వీరాంజనేయ స్వామికి పౌర్ణమి పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల్చినపల్లి గ్రామ



స్తులైన మునస్వామి రాజు కమలమ్మ గుడి నిర్మాతలు సహకారంతో మండలంలోని పంది ళ్ళపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన అభయ వీరాంజనేయ స్వామి పౌర్ణమి పూజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకు లు చాణిక్య స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకం అన్నదానం స్వామి వారికి సమర్పించారు. ఈ ప్రాంతం నుంచే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రావడంతో భక్త జన సంద్రమైంది వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు జయకుమార్ తండ్రి రాజన్న వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

## సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి





**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కదిరి ముత్తనపల్లి గ్రామంలో నెలకొని ఉన్న సిద్దేశ్వర స్వామిని శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. 9 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ బ్రహ్మోత్సవాల విశేషాలను ఆమె ఆలయ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు సుమారు 3 లక్షలకు పైగా భక్తజనం హాజరైన ఈ బ్రహ్మోత్సవాల గురించి ఆమెకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు.భక్తి పరవశంతో పాటు తలపై కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమం గురించి తెలుసుకొని ఆమె ఆశ్చర్యపోయారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మునిరత్నం గౌడ్,నిర్వాహకులు చంద్రశేఖర్,శ్రీరాములు,మంజునాథ్ గౌడ్,తదితరులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణలతో ఆమెను ఆశీర్వదించారు. దర్శనానంతరం ఆమె బెంగళూరు బయలుదేరి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో నారా భువనేశ్వరి తోపాటు ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టపద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు ఆర్డీఓ శ్రీనివాసులు, శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు సర్పంచ్ విజయ రామ్ రెడ్డి,ఇతర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతలు పలువురు వైయస్సార్ నాయకులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు జిల్లా పరిషత్ చైర్మన్



శ్రీనివాసులు జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి జెడ్పిటిసి శ్రీని వాసులు వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షు లు బుల్లెట్ దండపాణి ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర ఉమెన్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య కఠినత్వం... సెలవు దినాల్లో తరగతులు

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయం అధికారులు వారికి వత్తాసు పలుకుతూ మామూలు మత్తులో వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. అందువలన ఆ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ లు ఆడింది ఆట పాడింది పాటలా వ్యవహరిస్తున్నారు..

**విద్యార్థులకు దండన...** విద్యార్థులు బాగా చదువుతున్న వారు అయినా సరే ఫీజులు చెల్లించకపోతే వారిని తోటి విద్యార్థుల్లో నిలబెట్టి ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఫీజు సకాలంలో చెల్లించకపోతే బాగా చదువుతున్న ఫస్ట్ క్లాసు విద్యార్థులను కూడా తోటి విద్యార్థుల్లో నిలబెట్టి మాట్లాడడంతో వారు అవమానానికి గురై చదువు మీద ధ్యాస కోల్పోయి వారు తోటి విద్యార్థులు చులకనగా చూస్తున్నారని ఒక భావంతో తల్లిదండ్రులకు చెప్పుకోలేక పాఠశాలకు పోనని మొరపెట్టుకుంటున్నారు. వేలకు వేల హెచ్చించి అప్పులు చేసి తమ పిల్లలు బాగా చదువుకోవాలని ఆలోచన తో విద్యార్థి తల్లిదండ్రులు శ్రీ చైతన్య పాఠశాలలో చేర్పిస్తే ఫీజులు చెల్లించడంలో కాస్త లేట్ అయితే ఆ ప్రభావాన్ని విద్యార్థుల మీద చూపించి వారు చదువుకునే దానికి కూడా ఆలోచన లేకుండా వారిపై ఫీజు చెల్లించలేదని నేపముతో కక్ష సాధువులు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం చైతన్య మూడో బ్రాంచ్ ప్రిన్సిపాల్.. దీంతో విద్యార్థులు ఆ పాఠశాలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.

**సెలవ దినాల్లో కూడా తరగతులు...** నిర్బంధమైన విద్యను నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతూ చదువులు చెబుతున్నారు. ఇది ఎక్కడో కాదండోయ్ శ్రీకాళహస్తి పట్టణంలోని చైతన్య విద్యాసంస్థలలో మూడో బ్రాంచ్ ప్రిన్సిపాల్ నిర్వహం. ఈమెకు 5వ తరగతి వరకు పరిమిషన్ ఇస్తే ఎనిమిదో తరగతి వరకు చదివిస్తుంది విద్యార్థులని. ఈమె చెప్పిందే వినాలి పరిమిషన్ లేకపోయినా తరగతుల పెంచుతుంది. ఏదన్నా మాట్లాడితే విద్యార్థులు తల్లిదండ్రులను ఎడాపెడా వాం చేస్తుంది.. ఈరోజు సెలవు కదా మనం పిల్లల్ని స్కూలుకి తీసుకు వెళ్ళలేము కదా అని ఆ తల్లిదండ్రులు అనుకోవడం తప్పండోయ్. సెలవు అయినా సరే విద్యార్థులు పాఠశాలకు పంపించాల్సిందే.. లేదంటే వారికి వార్నింగ్ ఇస్తుంది.. ఇంత జరుగుతున్న స్థానికంగా ఉన్న తొట్టంబేడు ఎంఈఓ ఆమెకు ఏమి పట్టి పట్టనట్లు ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తుంది. తొట్టంబేడు మండలం ఎంఈఓ కార్యాలయ ప్రహరీ గోడకి అవతలపక్కన్నదే ఈ చైతన్య మూడోవ బ్రాంచ్ అయినా ఆ ఎంఈఓ పట్టీ పట్టనట్లు వ్యవహరించడం కోసమెరుపు..

**శృతి మించుతున్న ఆగడాలు...** ఆ పాఠశాలలో ఆ ప్రిన్సిపల్ ఆగడాలు అంతా అంతా కాదండోయ్. ఎంతటి వారినైనా ఎదిరిస్తుంది ఎవరినైనా బెదిరిస్తుంది. మీరు ఏమైనా చేసుకోండి నాకేంటి నాకు కావాల్సింది డబ్బులు. ఫీజు కడితేనే మీ పిల్లలు పాఠశాలలో ఉంటారు. పరీక్షలు రాస్తారు.. లేదంటే ఇంటికి పంపిస్తా.. అంటూ విద్యార్థులు తల్లిదండ్రులను బెదిరిస్తుంది.. విద్యార్థులు అయితే తోటి విద్యార్థులు చూస్తున్నంగానే నిలబెట్టి మరి డబ్బులు చెల్లించలేదని ఆ విద్యార్థులును నిలబెట్టి కడిగేస్తుంది. దీంతో మనస్థాపానికి గురవు తున్న విద్యార్థులు కొంతమంది ఆ పాఠశాలకి పోకుండా నిలిచి పోయారు కూడా. మరి కొంతమంది అవమానాలని భరిస్తూ పాఠశాల కు పోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇలాంటి పాఠశాలలుపై ఈ ప్రిన్సిపాల్‌పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**డీఈఓ కె.వి.కుమార్‌ని వివరణ కోరగా...** హోలీ, రంజాన్ సందర్భంగా సెలవు ప్రకటించిన సమయంలో పాఠశాలలు నిర్వహిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆ సమయంలో పాఠశాల నిర్వహిస్తే వారికి జరిమానా కూడా విధిస్తామన్నారు. అయితే ఈ చైతన్య మూడవ బ్రాంచ్ పాఠశాలపై తిరుపతి జిల్లా జిల్లా విద్యాశాఖ వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రథంపై కళ్యాణ వెంకటరమణ స్వామి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని కోనేటి వద్ద వెలసి ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రథంపై మాడవీధుల్లో కళ్యాణ వెంకటరమణస్వామి సంచరించారు. ఈ వేడుకను చూడడానికి మండలంలోని నలుమూల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథంను లాగుతూ ఆనంద పరవశం చెందారు ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ మునీంద్ర ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచారి ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం






(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుందని తల్లి మొదలు చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను అలవోకగా చేయగలరని ఇంట్లో మహిళా విద్యావేత్త ఉంటే ఆ ఇల్లు గౌరవంగా ఉంటుందని ,అలాగే దేశ ఆర్థిక అభివృద్ధిలో మహిళ పాత్ర చాలా కీలకం రామారావు ఆడపిల్లలకు మగవారితో సగభాగం ఆస్తి హక్కు కల్పించాలని గుర్తు చేశారు. రాస్ కార్యక్రమాలను కొనియాడారు. తదుపరి రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో ముందున్నారని అద్భుత తెలివి, ఆలోచించే విధానంలో రోజురోజుకు మంచి పురోగతిని సాధిస్తున్నారని తెలియజేశారు. అనంతరం వయోవృద్ధులకు చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు ,మూడు చక్రాల సైకిల్, టైలరింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందించారు. శోభన్‌బాబు, డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వ పరంగా కూడా అనేక పథకాలను మహిళలకు ప్రవేశపెట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ జాయింట్ సెక్రటరీ మమత, విజయ కుమార్, నాయకుల ఈశ్వర్ ప్రసాద్, ఈశ్వరరావు, ఈశ్వర్ రెడ్డి, రాస్ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.






## కొణిదల నాగేంద్రబాబుకి శుభాకాంక్షలు

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవ విజేతలుగా నిలిచిన కూటమి అభ్యర్థులకు జనసేనపార్టీ నుండి నేడు ఎమ్మెల్సీగా ఎన్నికై కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రజా సేవలో నిమగ్నం కాబోతున్న మా రధసారధి కార్యకర్తల పోరాటం తెలిసిన నాయకుడు, ప్రియతమ నేత, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్ర బాబుకి అంజూరు చక్రధర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



## ఇంటిలో ఎవరు లేని సమయంలో బంగారు నగలు అపహరణ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పాలేరు గ్రామ పంచాయతీ శేషాపురం గ్రామంలో గురువారం రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో ఇంటి యజమాని సుజాత, తండ్రి సుబ్రహ్మణ్యం పౌర్ణమి సందర్భంగా ఇంటికి తాళాలు వేసుకుని గుడికి వెళ్లడంతో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో తాళం పగలగొట్టి 20గ్రాముల బంగారం, 2జతల కమ్మలు, 1 నల్లపూసల దండ, 180గ్రాముల వెండి దొంగలించు కొని పోయారు. దీనిపై సుజాత బంగారు పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు సీఐ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి ఇంటికి వెళ్లి దొంగతనం జరిగిన పరిసరాలను, వారి ఇంటి తాళం ఎలా పగలగొట్టారు అనే విషయంపై పరిశీలించిన బంగారు పాల్యం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ బాబు, పీసీ సురేంద్రలు ఉన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ జనసేన నాయకులచే ఘనంగా జరిగింది. స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలహారం సమర్పించి, కేక్ కటింగ్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం దేవాలంపేట వందనమల్లేశ్వర స్వామి దేవ స్థానంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయ కులు జిల్లేడు అరుణ్ కుమార్,పూల చైతన్య, హరీష్, గంగవరం చెందు అలాగే పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘంగౌరవా ధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు వి.ఎం.రూపేష్, సుబ్బనాగయ్య, సుదర్శన్, శివకుమార్, శబరి, జన, భాస్కర్ పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండల యువనాయకుల ఆధ్వర్యంలో 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగురవేసి టపాకాయలు కాల్చుతూ బారీ కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన అందరికి పంచిపెట్టారు. అనం తరం 100మంది పేదలకు అన్నదానం చేశారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, యువత అధ్యక్షుడు ఎ.కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, తులసిరామ్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, తగ్గువారిపల్లి మహేష్, మొగిలి ప్రసాద్, తులసి, బాబు, మురగేష్, శివరాజ్, సిరాజ్, యువరాజ్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## కెనడా తెలుగుతల్లి గుర్రాల లక్ష్మీప్రసాద్ స్మారక పురస్కారానికి బాలాజి ఎంపిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి ఎంపీడీఓ పలమనేరు బాలాజి కెనడా తెలుగుతల్లి పత్రిక అంది ంచే గుర్రాల లక్ష్మీప్రసాద్ స్మారక పురస్కారానికి ఎంపిక య్యారు. ఈ మేరకు రచయితకు నిర్వాహకులు కెనడా నుండి పురస్కార వివరాలను తెలియజేశారు. తెలుగు సాహిత్యంలోనే తొలి ఎరుకల కథా సంపుటి ఏకలవ్య కాలనీలో ఎరుకల జీవన గాథలను రచయిత అద్భుతం గా చిత్రీకరించారన్నారు. ఎరుకల జీవితాల్లో మార్పు కోసం పేదరిక నిర్మూలన కోసం, అస్తిత్వ చైతన్యం కోసం చేసే పోరాటాన్ని చిత్రీకరించిన ప్రయత్నం కథకు గాను కెనడా నుండి వెలువడే తెలుగు తల్లి సాహిత్య పత్రిక, జిఅండ్‌జి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గుర్రాల లక్ష్మీప్రసాద్ స్మారక పురస్కారం 2025ను పలమనేరు బాలాజీకి ప్రకటించారు. కెనడా నుండి ఈ మేరకు రచయితకు సమాచారం అందినట్లు రచయిత తెలిపారు. గత 34 సంవత్సరాలుగా కథ కవిత నవల విమర్శ పక్రియల్లో సాహిత్య కృషిని కొనసాగిస్తున్న పలమనేరు బాలాజి ఇప్పటికే తన రచనలకు గాను జాతీయ అంతర్జాతీయ రాష్ట్రస్థాయిలో వివిధ పురస్కారాలను పొందారు. విశ్వవిద్యాలయాల్లో వీరి రచనలపై పరిశోధక విద్యార్థుల కు ఎంఫిల్, పిహెచ్‌డీలు ప్రదానం చేశారు. మాటల్లేని వేళ, ఇద్దరి మధ్య, లోపలేదో కదులుతున్నట్టు మూడు కవిత సంపుటాలను, గదిలోపలి గోడ, చిగురించే మనుషులు, ఒక సాయంత్రం త్వరగా ఇల్లు చేరినప్పుడు, ఏకలవ్య కాలనీ నాలుగు కథా సంపుటాలను, నేల నవ్వింది నవలను పలమనేరు బాలాజి వెలువరించారు. తెలుగు సాహిత్యంలోనే తొలిసారిగా ఆదివాసి ఎరుకల కథలను ఏకలవ్యకాలని పేరిట కథల సంపుటిని తీసుకొచ్చారు. తన రచనలకు స్మైల్ పురస్కారం, కందుకూరి వీరేశ లింగం పంతులు స్మారక పురస్కారం, నూతలపాటి గంగాధరం పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ పుర స్కారం, రెండుసార్లు ముఖ్యమంత్రిచే రాష్ట్ర తెలుగు భాషా పురస్కారం, బిసి సంఘాల నుండి బహుజన సామాజిక రచయిత పురస్కారం, డాక్టర్ మడభూషి రంగాచార్య సాహిత్య పురస్కారం తదితర పురస్కా రాలు అందుకున్నారు. కేంద్రసాహిత్య అకాడమీ ఆహ్వానంపై జాతీయ స్థాయిలో తెలుగు భాషా ప్రతినిధిగా సాహిత్య అతిథిగా కలకత్తాలోని శాంతినికేతన్‌ను వారం రోజులు సందర్శించారు. కలకత్తా, ఢిల్లీ, జైపూర్,ఆగ్రా, బెంగళూరు అంతర్జాతీయ సాహిత్య సదస్సులకు ఆయ న ఎంపికయ్యారు. పురస్కారానికి పలమనేరు బాలాజీ ఎంపికవడం పట్ల రచయితలు సాహిత్య అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



## రైతులకు రూ.20వేలు ఆర్థికసాయం చేయాలి

**నగరి, మేజర్‌న్యూస్:** రైతులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు రూ.20 వేలు ఆర్థికసాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్ చేశారు. నగరి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పటికి 10 నెలలు అవుతున్న పట్టించుకోలేదని ఆరోపించారు. ఒకప్పుడు దాన్యాలు లేని సమయంలో బర్మా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లమని, అయితే అప్పటి ప్రధాని ఇందిరిగాంధీ హరిత విప్లవం ద్వారా ఆహార దాన్యాల కొరత తగ్గిందని గుర్తుచేశారు. అలాగే కొన్ని లక్షల ఎకరాలు వ్యవసాయ భూముల నీటి కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టును కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదేనని ఆయన గుర్తు చేశారు. రైతులకు పెరిగి ఉన్న యూరియా ధరలకు కళ్లెం వేస్తూ యూరియా బస్తాలకు సబ్సిడీ ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన గుర్తు చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేసిందని తెలిపారు సుమారు 75 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు దక్కుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న రైతుకు రూ 20,000 ఆర్థిక సాయం ఇంతవరకు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. వెంటనే రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 11 సంవత్స రాలు అవుతుందని అయితే ఇప్పటివరకు రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా ఉందని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఎస్సీలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీదేనని ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్లు రావడంలేదని, విద్యార్థుల చాలా కష్టపడుతున్నారని ఆరోపించారు.





## గ్రామ పంచాయతీ కార్యాలయం

### బహిరంగ వేలము ప్రకటన

రె.క. నెం. 09/2025 తేది: 10-03-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమునకు ఏమనగా 2025-26 సంవత్సరమునకు అనగా తేది: 01-04-2025 నుండి 31-03-2026 వరకు వి.కోట గ్రామ పంచాయితీకి సంబంధించిన ఈ దిగువ తెలిపిన సాలీనా గుత్తలను వేలము వేయుటకు గ్రామ పంచాయతీ వారి తీర్మానము నెం.216, తేదీ: 01-02-2025 మేరకు వసూలు చేసుకొనుటకు హక్కును పొందుటకై వి.కోట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణములో 19-02-2025వ తేది బుధవారము ఉదయం 11-00 గంటలకు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందినవారిచే గానీ, బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలము శ్రీ డివిజనల్ పంచాయతీ అధికారి, చిత్తూరు మరియు సర్పంచ్, వి.కోట వారి ఆధ్వర్యములో వేలము నిర్వహించబడును.

2025-26 సంవత్సరమునకు వేలము నిర్వహించబడు గుత్తల వివరములు.

| వ. నెం. | గుత్తల వివరములు | చెల్లించవలసిన డిపాజిట్టు రూపాయలు | సాల్వెన్సీ సర్టిఫికెటు రూపాయలు | సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టు రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | వారపు కూరగాయల సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు. | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 2 | దినసరి కూరగాయల మార్కెట్లలో రుసుము వసూలు చేసుకొను హక్కు. | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 3 | ప్రైవేటు బస్టాండు రుసుము వసూలు చేసుకొను హక్కు. | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 4 | పశువుల సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు. | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 5 | గొర్రెలు, మేకలు సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు. | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 6 | కమ్యూనిటీ లెట్రిన్లు | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 7 | జంతు వధశాలలో రుసుము వసూలు చేసుకొను హక్కు. | 2,000/- | - | - |
| 8 | పాత సామానులు | 1,000/- | - | - |
| 9 | పాత దినపత్రికలు | 1,000/- | - | - |

షరతులు: ఈ వేలమునకు సంబంధించి పూర్తి వివరములు తెలుసుకొనగోరువారు గ్రామ పంచాయతీ కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

శ్రీమతి.బి. పార్వతి, డివిజనల్ పంచాయతీ అధికారిణి, చిత్తూరు
శ్రీమతి పి.ఎస్.లక్ష్మి, సర్పంచ్, వి.కోట గ్రామ పంచాయతీ.
శ్రీ. కె.వై.శివశంకరయ్య, ఇఓ/ పంచాయతీ కార్యదర్శి, వి.కోట గ్రామ పంచాయతీ.


## రూప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాటిపర్తి పంచాయతీ కల్లి పూడి గ్రామం చెంచుమహాలక్ష్మి అమ్మవారి పవిత్రవోత్సవాలు కార్యక్రమం సందర్భంగా రూప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ నిర్మల వాసుదేవ నాయుడు, ఉచిత వైద్య శిబిరానికి రిబ్బన్ కటింగ్ చేసి, సహచర మిత్రులైన డాక్టర్ల తో సహాయంతో సుమారు 2000 మంది ఉచిత వైద్య సేవలు అందించి, రక్త పరీక్షలు చేసి,వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య కుమార్ రెడ్డి, డాక్టర్ నారాయణ, డాక్టర్ రాధా, డాక్టర్ కృష్ణకుమార్, వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మల వాసు దేవ నాయుడు, సర్పంచ్ కోగిల నాగేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, పెరుమాళ్ రెడ్డి, గోపిరెడ్డి, ముని రాజారెడ్డి, మురళి మోహన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ముక్కంటి సేవలో విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత అధ్యక్షులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. అనంతరం విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలుతో సనాతన ధర్మం మరియు దేవాలయాలు పైన జరుగుతున్నా దాడులను ఎలా ఎదుర్కోవాలో మార్గనిర్దేశం చేసారు. హిందువులు అంతా సంఘటితం అవ్వాలి అని అప్పుడే సనాతన ధర్మ రక్షణ సాధ్యం అవుతుంది అని సూచించారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి కార్యదర్శి శశాంక్ గూడూరు జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ శాండీల్య బజరంగ్దళ్ కార్యకర్తలు సతీష్, లోకేష్, హేమంత్ విశ్వహిందూ పరిషత్ నాయకులూ కిరణ్, శ్యామ్ పాల్గొన్నారు.

# నేడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర : చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా ప్రకటించిందని,ఈ మాసం మూడో శనివారం పారిశుద్ధ్యం పరిశుభ్రతనుపెంపొందించేందుకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను అందరి భాగస్వామ్యం తో విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు,ఎంపీడీఓల కు తమ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగు తున్నదని, మార్చి 15వ తేదీన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహం ప్రధాన అంశం గా కార్యక్రమాలు నిర్వహించాలనన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణాలు,గ్రామాలు, పారిశ్రామిక,వాణిజ్య ప్రాంతాలు,ఆసుపత్రులు, విద్యాసంస్థలు,సంక్షేమ హాస్టల్ లు, అంగన్వాడీ కేంద్రాలు,మార్కెట్ లు,రైలు, బస్ స్టేషన్లు,జాతీయ రహదారులు,ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, మార్కెట్ యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగాచేపట్టాలన్నారు.మన రోజువారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలనన్నారు.స్వచ్ఛత ప్రాముఖ్యతను తెలియజేసేలా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహం పై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివినిర్వహించాలన్నారుప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు,ప్రజల భాగస్వామ్యం తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రతి శాఖలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలని,ఇందుకు సంబంధించిన వివరాలను స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర యాప్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ స్వామి వారి రథోత్సవం

## - రథోత్సవంలో పాల్గొన్న నారా భువనేశ్వరి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరులో వెలిసిన శ్రీ కోదండరామస్వాముల వారి బ్రహ్మోత్సవములలో భాగంగా 7 వ రోజు అంగరంగ వైభవంగా రాతి చక్రాల రథోత్సవంపై శ్రీ కోదండరామ స్వామి విశేష అలంకారంతో రాళ్ళబూదుగూరు గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కోదండరామ స్వామి రథోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి వర్యులు సవితకు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. తదనంతరం శ్రీ కోదండ రామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నుండి బయలుదేరి రథోత్సవం లో పాల్గొని ప్రజలకు అభివాదం తెలిపారు. రథోత్సవంలో భాగంగా రాళ్ళబూదుగూరు వంశ పారంపర్య ధర్మకర్తలు కేజే ప్రశాంత్ నాయుని వారిచే సీఎం చంద్రబాబు నాయుడు సౌజన్యంతో, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మెన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఈరోజు రథోత్సవాన్ని నిర్వహింప చేశారు. వేలసంఖ్యలో పాల్గొన్న భక్తులకు చింతల ఎల్లాగరం కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి వారిచే అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేరళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు విశేషంగా ఆకర్షించింది. రథోత్సవం విచ్చేసిన భక్తులకు దేవుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవంలో భాగంగా సాయంత్రం వినాయక యూత్ వారిచే నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు.పోలీసు సిబ్బంది వారిచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవంలో ప్రజా ప్రతినిధులు నాయకులు వేలాదిమంది భక్తజనం పాల్గొన్నారు. రాళ్ళబూదుగూరు యువత సహాయ సహకారాలతో రథోత్సవం వైభవంగా జరిగింది.






# విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం

## - చుడా చైర్మన్ కటారి హేమలత

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని చూడా చైర్మన్ కటారి హేమలత పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు నగరంలోని స్థానిక రామ్ నగర్ కాలనీ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో మెమోరియల్ బోనల్ స్పోర్ట్స్ మీట్ రీజియన్ ఇంచార్జ్' ఛక్రధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చూడా చార్మెన్ కటారి హేమలత, నగర మేయర్ అముద పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు క్రీడలు నేర్పిస్తున్నారని శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో విద్యార్థులు ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఏజిఎం సురేష్ మదనపల్లి రీజియన్' ఇంచార్జ్ బి. శ్రీధర్, చిత్తూరు. ట్రాఫిక్ సి.ఏ నిత్యహిబు చిత్తూరు. మండల విద్యాశాఖ అధికారి ఏ. సెల్వరాజ్ పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

# లక్ష్మీ నరసింహ స్వామికి చల్లా బాబు పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగానిపల్లి పంచాయతీ గుట్టపల్లి గ్రామం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సీనియర్ టిడిపి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ రాంబాబు హరి మహేంద్ర భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ వడ్డెర సంఘ నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రమణ్యం రాంపల్లి కృష్ణ నాగప్ప సల్లారపల్లి హరి కంగా నెల్లూరు రమణ మంగళం సోమశేఖర్ సంజీవ షణ్ముఖ హరి మల్లికార్జున ఉలవలు దీన్ని ఆదినారాయణ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన బిసి నేత షణ్ముగం

## - టిడిపిలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని వినతి....
## - అధిష్టాన దృష్టికి తీసుకెళ్లి మంత్రి వెల్లడి..

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ బిసి విభాగ ఉపాధ్యక్షులు షణ్ముగం రేణిగుంట విమానాశ్రయంలో విఐపి గ్యాలరీలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా షణ్ముగం మంత్రి తో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించడం కోసం, తెలుగుదేశం పార్టీ విజయం కోసం కష్టపడిన పార్టీలోని బడుగు బలహీన వర్గాల వారికి త్వరలో రాష్ట్రంలో ప్రకటించనున్న నామినేటెడ్ పదవులలో సముచిత న్యాయం జరిగే విధంగా పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని మంత్రిని కోరారు. అలాగే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు చంద్రబాబు నాయుడు చేస్తున్న పాలనను జిల్లా ప్రజలు ఏ విధంగా స్వాగతిస్తున్నారు సంక్షేమ పథకాలు జిల్లాలో ఏ విధంగా అందుతున్నాయో అనే అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బిసి వర్గానికి చెందిన మంత్రిగా బీసీలకు పార్టీలో తగిన ప్రాధాన్యతను అందించేందుకు సహకరించాలని కోరారు. ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటినుండో బీసీల పక్షపాతిగా పేరుగాంచారని ఆయన తెలిపారు ఆయన ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల వారు అన్ని రంగాలలో ఆర్థికంగా ఈ ఐదేళ్లలో ఎదగడం ఖాయమని మంత్రి కొల్లు రవీంద్ర కూడా తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి సుగుణవతి సైతం పాల్గొన్నారు.



# ప్రభుత్వం క్రీడారంగంపైన ప్రత్యేక దృష్టి సారించి క్రీడా మైదానాలు అందుబాటులో తెస్తున్నాం : తిరుపతి కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో గల గొల్లవాని గుంట క్రికెట్ మైదానం ను శాప్ చైర్మన్ రవి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్ నందు స్మార్ట్ సిటీలో భాగంగా గొల్లవాని గుంట క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలించి అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ మైదానం పనులు దాదాపు పూర్తయ్యాయని మరియు 65 మంది సీటింగ్ సామర్థ్యంతో పెవిలియన్ మరియు 315 మంది సభ్యుల సీటింగ్ సామర్థ్యంతో గ్యాలరీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రాజెక్టుల మొత్తం విలువ రూ. 6 కోట్లు రూపాయలని, అందులో పూర్తయిన పనుల విలువ సుమారుగా రూ. 4.5 కోట్లని తెలిపారు. ఇంకా 1.5 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు అదనముగా శాప్ వారి నుండి 2 కోట్లు నిధులను మంజూరు చేస్తామని శాప్ చెర్మన్ తెలిపారన్నారు. మన రూరల్ స్పోర్ట్స్ అయినటువంటి కబడ్డీ, కోకో వాలీబాల్ వంటివి ఇందులో నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రికెట్ పిచ్ లను ఈ నెలలోనే అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన పనులు సకాలంలో పూర్తిచేసి శాప్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. దాని నుండి వచ్చే ఆదాయాన్ని దాని అభివృద్ధి పనులకు, స్టేడియం నిర్వహనకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ డ్రై స్టోన్ పిచింగ్ మరియు వాకింగ్ ట్రాక్, బండ్ లైటింగ్, రైలింగ్, బండ్ లైటింగ్ మరియు హార్టికల్చర్ అభివృద్ధి పనులు, 3 పిచ్‌లతో కూడిన క్రికెట్ మైదానం, హై మాస్ట్ లైటింగ్, గడ్డి టర్ఫింగ్, డ్రెయిన్లు, పెవిలియన్ తదితర పనులు సకాలంలో పూర్తి చేస్తాం అన్నారు. మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ లో భాగంగా ఈ క్రికెట్ మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నగర వాసులకు అనుకూలమైన ప్రదేశం అని, ఈ మైదానం నగర నడి బొడ్డున ఉన్నందున క్రీడ ప్రియులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడా, విద్య, వైద్య టూరిజం ఇతర రంగాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త జిల్లాలో వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తిరుపతిని క్రీడా హబ్, సంస్కృతిక హబ్ , టూరిజం హబ్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ధృడ సంకల్పంతో ఉన్నారన్నారు. వారి ఆదేశానుసారం ఇప్పటికే శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ గారి చొరవతో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. గొల్లవాని గుంట క్రీడా మైదానం అందుబాటులోకి వస్తే జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయవచ్చు అన్నారు. ఈ మైదానంలోనే స్థానికులకోసం కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి ఇతర క్రీడల కొరకు ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నామన్నారు. క్రికెట్ ఆటకు పిచ్ ను సిద్ధం చేస్తామని, త్వరలోనే ఈ మైదానాన్ని సంపూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలక సంస్థ ఎస్ ఈ సురేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, స్పోర్ట్స్ సిబ్బంది మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### శ్రీ అగర వినాయగర్ స్వామివారి

## 12వ మహా కుంభాబిషేకం

### – మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాలి భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణం పుదుపేట ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ అగర వినాయగర్ స్వామివారి 12వ సంవత్సరం మహా కుంభాబిషేక ఆలయ పునరుద్ధరణ, జీర్ణోద్ధారణ రజిత అష్టబంధన మహోత్సవం సందర్భంగా నాల్గవ రోజు శుక్రవారం ఆలయంలో జరిగిన విశేష పూజ కార్యక్రమాల్లో అనుష్ఠానంలు, క్షీరతర్పణలు, చతుర్విధహోమం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గాలి భానుకు ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికి, స్వామివారి దర్శనానంతరం ప్రసాదాలతో ఆలయ వేద పండితులు సత్కరించారు.



---

## అమెరికాలో కాల్పులకు గురైన మోహన్‌సాయికి అండగా ఉంటాం

### - మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** యూఎస్‌ఏలో మెమ్ఫిస్, టెనస్సీ కాల్పులకు గురై తీవ్రంగా గాయపడిన పొతుగుంటకు మోహన్‌సాయికి పూర్తి సహాయాన్ని అందించనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఏర్పేడు మండలం గోవిందవరం మోహన్, గురువారం రాత్రి 11:30 గంటల సమయంలో తన మిత్రుడి కారులో ఉన్నప్పుడు దాడికి గురయ్యారు. మెమ్ఫిస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ నివేదికల ప్రకారం, మోహన్ కారు ముందు సీట్లో ఉండగా ఒక దుండగుడు కార్ వద్దకు చేరుకొని ముందు ప్రయాణికుడు విండో ద్వారా రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు, దీంట్లో మోహన్ భుజంపై చేతికి బుల్లెట్లు తగిలాయి. అయినప్పటికీ, గాయాలతో ఉన్న మోహన్ వెంటనే కారును నడిపి హైలాండ్‌లోని వాలెరో గ్యాస్ స్టేషన్‌కు చేరుకొని 911కు కాల్ చేశాడు. అత్యవసర సేవలు చేరుకొని మోహన్‌ను ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం అతను తీవ్ర పరిస్థితిలో ఉన్నాడు. ఇదిలా ఉండగా గోఫండ్‌మీ. కామ్ ద్వారా సుజనా పరమ్ ప్రారంభించిన నిధుల సేకరణలో మోహన్‌కు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందుతోంది. తన భావోద్వేగపూరిత పోస్ట్‌లో, ఇలాంటి అనూహ్య ఘటన మా కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది, మేము తక్షణ సహాయానికి అవసరం అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి వరకు 15,000 నిధులు సేకరించబడ్డాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మోహన్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా సంప్రదించి, పూర్తి మద్దతును ప్రకటించారు. మోహన్ చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా, ప్రభుత్వ మద్దతును కూడా తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నారై సభ్యులు. మోహన్ సన్నిహితుల ద్వారా అతని ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మోహన్‌కు అత్యుత్తమ వైద్యం అందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ విషయంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తన ట్విట్టర్. ఎక్స్ ఖాతాలో ఒక ట్వీట్ చేశారు. మోహన్ సాయి పొతుగుంట ఆరోగ్య పరిస్థితి గురించి మేము తీవ్రంగా కలత చెందుతున్నాం. అతనికి మేము అవసరమైన అన్ని సహాయ చర్యలు తీసుకుంటాము. నేను వ్యక్తిగతంగా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వ మద్దతు కూడా పొందేందుకు కృషి చేస్తాను. మోహన్ త్వరగా కోలుకోవడం కోసం ఉత్తమ వైద్యం అందించడానికి కట్టుబడి ఉన్నాము. మా ఎన్‌ఆర్ఐ బృందం అతని ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తూ ఉంటుంది. మోహన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రస్తుతం మెమ్ఫిస్ పోలీస్ శాఖ ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తోంది. నిందితుల గురించి ఇంకా సమాచారం లేదు, మరిన్ని వివరాలు రాబోయే రోజులలో వెల్లడి కానున్నాయి అని తెలిపారు.



---

### విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని చీకిలదిన్నెపల్లి గ్రామ సమీపంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో విద్యుదాఘాతంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఫ్యాన్లు తిరగకపోవడంతో చత్తీస్‌ఘఢ్‌కు చెందిన కిరసాయి యాదవ్ ఫ్యాన్లు పరిశీలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అపస్మారస్థితిలో పడిపోగా స్థానికులు గుర్తించి 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు తెలిసింది.









## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్విఎన్ బట్టి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణరావు ,మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కృష్ణకుమార్, ఎమ్మెల్యే ఎరుపతినేని శ్రీనివాసరావు ,ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కుప్పం వైస్సార్సీపీ ఎమ్మెల్సీ భరత్, తెలంగాణ బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సినీ నటి సంయుక్త మీనన్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.











### కదిరి నరసింహ స్వామికి పౌర్ణమి పూజలు

#### – స్వామివారి సేవలో గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని 29ఎ చింతమాకుల పల్లి పంచాయతీ బయపల్లి లో గల కదిరి నరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ విగ్రహాన్ని చాందిని బండిపై ఊరేగించారు రాత్రంతా జాగారం నుండి మొలకలను తెచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ ప్రాంతం నుంచి కాకుండా చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో భయపల్లి భక్తజనసంద్రమైంది. చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా అన్న సమర్పణ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తేరు వీధి దేవస్థానం బస్ షెల్టర్ నందు పౌర్ణమికి సందర్భంగా జెడ్. పి. హెచ్ బాయ్స్ హైస్కూల్ 1994 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం అన్నదానం చేశారు. పౌర్ణమి. బిష్మా ఏకాదశి సందర్భంగా ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని మిత్ర బృందం వారు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యం హారతి సమర్పించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 300 మంది భక్తులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రతి పౌర్ణమికి జెడ్. పి. హెచ్. ఎస్ 1994 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ మిత్రులందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు. మహత్కర పుణ్య కార్యంగా భావించి ఎస్ఎస్సి 1994 మిత్ర బృందం అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

# వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని కెఎంఆర్ కన్వర్షన్ సెంటర్ నందు శుక్రవారం సాయి వేద,విశాల్ కృష్ణ రెడ్డి వివాహానికి తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, గున్నం సేవా ట్రస్ట్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ట్రిబుల్ ఐటీ కాలేజీ విద్యార్థి మృతి



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండూరు చెరువు వద్ద జాతీయ రహదారిపై శ్రీ సిటీ ట్రిబుల్ ఐటీ కాలేజీ నందు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ నెల్లూరు నుండి చెన్నైకి వెళ్లే లారీ ఢీకొనడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. తడ పోలీసులు వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రత్యూష్ (21) శ్రీ సిటీ నందు ట్రిబుల్ ఐటీ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు . శుక్రవారం హోలీ పండుగ కావడంతో రంగులు కొనుగోలు నిమిత్తం కాలెజి స్కూటీలో సూళ్లూరుపేటకు వెళ్లి రంగులు తీసుకొని తిరుగు ప్రయాణంలో కొండూరు చెరువు వద్దకు వచ్చేసరికి లారీ వెనకనుంచి ఢీకొనడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కె కొండప్పనాయుడు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతి చెందిన విద్యార్థిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆగి ఉన్న లారిని ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నాయుడు పేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి పెన్నేపల్లి వద్ద చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న ఎస్సై కె నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. ఎస్సై కథనం మేరకు బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న బైక్ పెన్నేపల్లి వద్ద ఆగి ఉన్న లారిని ఢీ కొనడంతో బెంగళూరుకు చెందిన ప్రదీప్ (26) అక్కడిక్కడికే మృతి చెండాడు. మృత దేహాన్ని వంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, వెంటనే సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందజేసారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మరణించిన వ్యక్తి సుమారు 38 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు గల వాడని, అతని పేరు వెంకటేష్ గా విచరణలో తేలిందని తెలిపారు. మృతుడి గురించి మరిన్ని వివరాలు, అతని మరణానికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. మృతి చెందిన వ్యక్తి లేత గులాబీ రంగు షర్టు, మాసిపోయిన నలుపు రంగు ప్యాంటు ధరించి, కుడి చేతికి యెరుపు రంగు దారం, బూడిద రంగు గల మొలతాడు కట్టుకుని, మాసిన గడ్డం, మాసిపోయిన జుట్టుతో ఉన్నట్టు తెలిపారు. ఇతని గురించి వివరాలు తెలిసిన వారు కుప్పం అర్బన్ పోలీసు స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.

# కన్నుల పండుగల హోలీ వేడుకలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో హోలీ వేడుకలను కనుల పండుగల నిర్వహించారు. స్థానికంగా ఉన్న రాజస్థాన్ మార్వాడి సేట్లు ఆధ్వర్యంలో రంగులు చల్లుకుంటూ డీజే పాటలు వేసుకొని అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు నిర్వహించారు. వారు చేసే హోలీ నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ హై స్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని భాస్కరపేట మున్సిపల్ హైస్కూల్‌లో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సందర్భంగా పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొని పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంతటి సవాలునైనా అధిగమించవచ్చని, జీవితమంటేనే ఎన్నో సవాళ్లతో కూడుకుని ఉంటుందన్నారు. ఎదురయ్యే ప్రతి పరిస్థితిని సమయస్ఫూర్తితో అధిగమిస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఉద్బోధించారు. ఈ దశలో మీ ఏకాగ్రతను సడలించే ఎన్నో పరిస్థితులు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని నిలబడినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులనుద్దేశించి రాబోవు పదో తరగతి పరీక్షలు మీ జీవితంలో కీలకమని తెలియజేస్తూ అందరూ పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు తల్లిదండ్రులకు, మున్సిపల్ హైస్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ.. విద్యార్థులకు స్టేషనరీ పెన్సిల్, స్కేల్, పెన్, ఎగ్జామ్ ప్యాడ్‌లు అందజేశారు. మున్సిపల్ హైస్కూల్ కు ఎలాంటి అవసరం వచ్చిన కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఉపాధ్యాయులకు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నెల రవి, శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, కయ్యూరీ సాయి చరణ్, సంగంపల్లి సురేష్, చోటు, కయ్యూరీ తులసి, కయ్యూరీ కిరణ్ టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కయ్యూరీ శశి, శ్రీకాళహస్తి మండలం టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ, దినేష్, చందు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూపయ్య కాలనీ గిరిజనులు సమస్యలు పరిష్కరించాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ 18వ వార్డు భూపయ కాలనీలో జనరల్ బాడీ సమా వేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, నాయుడుపేట సిపిఎం నాయకులు శివకవి, ముకుంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపయ్య కాలనీలో అనేక సమస్యలతో ఇక్కడ ఉన్న గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీసం వసతులు లేవని, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, చిన్న గుడిసెలలో నివాసం ఉంటున్న గిరిజనులకు పక్కా ఇల్లు ఏర్పాటు చేసి, దారి సమస్యను వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. దారి సమస్యపై నాయుడుపేట పోలీసులు సిఐ, డీఎస్పీ వచ్చి పరిశీలించి ఇక్కడ నివాసమున్న గిరిజనులకు న్యాయం జరిగేటట్టు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపయ్య కాలనీ కమిటీ సభ్యులు వీరయ్య, అంకయ్య, పరమేశ్వరి, రాజేశ్వరి, కృష్ణ, రాజయ్య, లావణ్య వెంకటరమణయ్య సుబ్బయ్య పాల్గొన్నారు.

## జిల్లా మహాజన టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జిల్లా మహాజన టీచర్స్ అసోసియేషన్ సమావేశం మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాలపురం ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి జడ చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు చేమూరు మస్తాన్ మాట్లాడుతూ మహాజన టీచర్స్ అసోసియేషన్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో ఏర్పాటు చేశారన్నారు. మాదిగ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుల సంఘాల దగ్గరకు పోయి వారి సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం లేదని అన్నారు. మాదిగ ఉపాధ్యాయులకు ఏ సమస్య ఉత్పన్నమైన మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో మన సమస్యలను పరిష్కరించు కోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులుగా పట్రి వీరా రాఘవులు ప్రధాన కార్యదర్శిగా జడ చలపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో దూడలు పెంచలయ్య, రవి ప్రసాద్, పీరయ్య, జ్యోతి శ్రీశైల, 50మంది మాదిగ టీచర్స్ బృందం పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చదువు పట్ల ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువును అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అవరో దించవచ్చని తెలుగు పండిట్ జాతీయ అవార్డు గ్రహీత ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. శుక్రవారం పెనుమూరులోని తిరుమల ఆదర్శ విద్యా భవన్ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థులు వివిధ సాంస్కృత కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా,వినియం, దయ, చదువు పట్ల విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు పద్యాలతో, పాటలతో, నాటకాలతో వివరించారు. పదో తరగతి విద్యార్థులు రాబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణతలై పాఠశాల పేరు నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యారాలు ద్రాక్షాయిని, ప్రిన్సిపల్ ఏకాంబరం, లీడ్ కోఆర్డినేటర్ అల్మాస్ బేగం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ను సందర్శించిన సహాయ మార్కెటింగ్ సంచాలకులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 9వ తేదీన స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి రైతు బజార్ ను ప్రారంభించారు. అనంతరం రైతు బజార్ ను శుక్రవారం సహాయ మార్కెటింగ్ సంచాలకులు ఎం. పరమేశ్వరన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటలను సులువుగా విక్రయించుకునేందుకు రైతు బజార్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అక్కడ ఏర్పాటు చేసుకున్న రైతులతో వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారన్నారు. బయట విక్రయించే దానికన్నా రైతు బజార్లో ధర తక్కువ అన్నారు. వారు పండించిన పంటలు ఇక్కడ తెచ్చుకొని అమ్ముకోవచ్చున్నారు. పట్టణంలో ఉన్న ప్రజలు అందరూ రైతు బజారుకు వెళ్లి కూరగాయలు కొనుక్కోవచ్చునన్నారు. అనంతరం ఏఎంసీ సెక్రెటరీ వి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బజార్ నందు ఎలాంటి రుసుములు ఎవరికి చెల్లించవలసిన అవసరం లేదన్నారు. చిత్తూరు జిల్లాలోని పలమనేరు దినసరి కూరగాయల మార్కెట్ నందు రెండవది గా రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన కూరగాయలను ప్రజలకు ధర తక్కువతో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానంబ, లోకేష్, భార్గవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడులో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగాజరుపుకున్నారు. శుక్రవారం జనసేన నాయకుడు కానాల బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన సైనికులు 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల మధ్య జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం కేక్ ని కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సత్యారాయల్ టీఎస్ కుమార్ ఎల్కే రాజేష్, దినకరన్, ఆదికేశవ, పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఘనంగా హోలీ వేడుకలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాయుడుపేటలో హోలీ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ కాలనీలలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పాల్గొన్నారు. తెలుపుకున్నారు. పట్టణంలోని మార్వాడిలాంత ఒక చోటుకు చేరుకొని సంప్రదాయ బద్దంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవల్, శంకర్ లాల్, అశోక్, మహేంద్ర సింగ్, విక్రమ్ సింగ్ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి ద్వారా పేదలకు చేయూత

**- ఎమ్మెల్యే గాలి భాను**



**నగరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుండి నగరి మున్సిపాలిటీ పెరుమాల్ గుడి వీధికు చెందిన రామచంద్రా రెడ్డి, ఏకాంబర కుప్పంకు చెందిన కే. మునికృష్ణయ్య అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. చికిత్స కోసం అయిన మెడికల్ బిల్‌ని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ రిఫరెన్స్ లెటర్ ద్వారా (సిఎంఆర్ఎఫ్) కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో రామచంద్ర రెడ్డికి 2,57,747, కె. మునికృష్ణయ్యకి 2,53,910, మొత్తం 5,11,657 మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో ఎమ్మెల్యే అందజేసారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజును కలిసిన శేషాద్రి కుమార్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీగా ఎన్నికైన సోము వీర్రాజును జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం విజయవాడలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పాములశేషాద్రి కుమార్ ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. పాముల శేషాద్రి కుమార్ వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీ తెల్ల గుండ్లపల్లి గ్రామ నివాసి కావడం విశేషం.

## పాలకులు ఇటు చూడండి.. పల్లెటూర్లు మురికి కూపాలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** పచ్చదనం పరుచుకోవాల్సిన పల్లెటూర్లు మురికి కూపాల్లా దర్శనమిస్తున్నాయని, పాలకులు గ్రామీణ ప్రజల బాగోగులు పట్టించుకోవడం లేదని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. సిపిఎం రెండో రోజు ప్రజా చైతన్య యాత్రను శుక్రవారం తొట్టంబేడు మండలం బోనుపల్లి, కంచనపల్లి, చిట్టతూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉండడంపై పాలకుల తీరును గంధం మణి ఎండగట్టారు. ముఖ్యంగా దళితవాడల్లో మురుగు నీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనీ, మురుగు వెళ్లే దారి లేక ఇళ్ల ముందే నిల్వ ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ నిధులు పెద్దల కోసం ఖర్చు చేస్తారే తప్పా, పేదల కోసం నయా పైసా వెచ్చించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్ళు గడిచిపోతున్నా దళితవాడల్లో నేటికీ సరైన మౌలిక వసతులు లేవని వాపోయారు. బోనుపల్లి దళితులు శ్మశానానికి దారి సౌకర్యం లేక ఏళ్ల తరబడి అంతిమ యాత్రలను అనుభవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు స్పందించి గ్రామీణుల జీవన సౌలభ్యం కోసం తక్షణమే మౌలిక వసతులను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు పెనగడం గురవయ్య, గెడి వేణు, రాజా, గురునాధం, చుట్టు గురవయ్య, చందన్ కుమార్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగబాబుకి హృదయ పూర్వక శుభాకాంక్షలు

**– జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవ విజేతగా నిలిచిన కూటమి అభ్యర్థులకు, జనసేనపార్టీ నుండి నేడు ఎమ్మెల్సీగా ఎన్నికై కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రజా సేవలో నిమగ్నం కాబోతున్న మా రధసారధి, కార్యకర్తలు పోరాటం తెలిసిన నాయకుడు, ప్రియతమ నేత, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబుకి శ్రీకాళహస్తి జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకుమార్ తెలిపారు. పూజా కార్యక్రమం తర్వాత జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుదు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్యం రాబోయే ఇంటర్మీడియట్ నందు ఎంబైపిసి ను ప్రదేశపెట్టి ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ కోర్సులకు ఒకే అవకాశం కల్పించిందన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్తులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు. బహూకరించారు. స్థానిక ప్రజాప్రతినిదులు, పాఠశాల కమిటీ సభ్యులు, తల్లి దండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేశాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సివియన్ రెడ్డి, గోపి, శంకర, సోమశేఖర, భాను, భారతి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ వసతి గృహాల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో ఆరు వెనుకబడిన తరగతులు వసతి గృహాల్లో సుమారు15 లక్షలతో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. ఈ ఆర్వో ప్లాంట్లను శుక్రవారం ప్రారంభించారు. తిరుపతి జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిగా సాధు చంద్రశేఖర్ ఉన్న సమయంలో బీసీ బాలికల కళాశాల వసతి గృహం (తిరుపతి), ప్రి మెట్రిక్ బీసీ బాలికల వసతి గృహం (తిరుపతి), ప్రి మెట్రిక్ బీసీ బాలికల వసతి గృహం (తొట్టంబేడు), బీసీ బాలికల కళాశాల వసతి గృహం (శ్రీకాళహస్తి), బీసీ బాలికల కళాశాల వసతి గృహం (చంద్రగిరి), బీసీ బాలికల వసతి గృహం (చంద్రగిరి)లో తిరుపతి నగరం ముత్యాలరెడ్డి పల్లిలో గల కెన్ ఫిన్ హెూమ్స్ వారు కెనరా బ్యాంకు వారి సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద మేనేజరు బాలచంద్రారెడ్డి సహకారంతో సుమారు15 లక్షలతో ఈ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఈ ఆర్వో ప్లాంట్లు ప్రారంభోత్సవం సందర్భంగా కెన్ ఫిన్ హెూమ్స్ మేనేజరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదివే విద్యార్థులకు శుద్ధ జలం అందివ్వాలనే ఆశయంతో ఈ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి సహకరించిన విశ్రాంత జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సాధు చంద్రశేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కెన్ ఫిన్ హెూమ్ డిప్యూటీ మేనేజరు ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిణి జ్యోత్స్న ఏబీసీడబ్ల్యూవో లక్ష్మీనారాయణ, వసతి గృహాల వార్డెన్లు ఎన్.విజయకుమారి, శ్రీలక్ష్మి, మాలతి, రాధారాణి, ఫహమదున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## ఐదు టన్నుల అక్రమ రేషన్ బియ్యం సీజ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని మురకం బట్టులో అక్రమ రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వచ్చిన రహస్య సమాచారం మేరకు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించగా లైసెన్స్ లేని ఓ గోదాములో ఐదు టన్నుల అక్రమ రేషన్ బియ్యం ఉండడంతో తాసిల్దార్ బియ్యంను సీజ్ చేయడం తో పాటు కేసు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు.

## శాస్త్రోక్తంగా చెంచుమహాలక్ష్మి పవిత్రోత్సవాలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లిపూడిలో వెలసిన చెంచు మహాలక్ష్మి అమ్మవారి పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చెంచు మహాలక్ష్మి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా చెంచు మహాలక్ష్మి పవిత్రోత్సవాలు పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో మెహర్, ధన, బాలాజీ రెడ్డి, మునిచంద్ర, భక్తవత్సలరెడ్డి, పేట శేఖర్, హేమంత్, సురేష్, గౌతమ్, ముని రాజా, శీనయ్య, రవి, సంపత్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో ఏఎస్ఐ గురుస్వామి అంత్యక్రియలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కెవిబి. పేట గ్రామానికి చెందిన ఏఎస్ఐ గురుస్వామికి అంత్యక్రియలు శుక్రవారం పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. తిరుపతి జిల్లా వడమాల పేట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గురుస్వామి విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విధుల నిర్వహణ భాగంగా వెళ్లి వస్తుండగా బుధవారం యాక్సిడెంట్ అయ్యి మృతి చెందారు. కార్వేటి నగరం మండలం ఆర్‌కెవిబి పేట స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు పోలీస్ ఉన్నతాధికారులు, పుత్తూరు డిఎస్‌పి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీఐ, ఎస్సై, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు అలాగే నామినేటెడ్ పోస్టుల్లో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో చౌడేపల్లి లో వెలసిన బోయకొండ గంగమ్మ మా వడ్డెర్ల ఆడబిడ్డని ఆలయానికి ఇప్పటివరకు అనేక కులముల వారికి చైర్మన్ పదవులు ఇచ్చారని మాకు ఒక్కసారి కూడా చైర్మన్ పదవి ఇవ్వలేదని ఈసారి కూటమి ప్రభుత్వంలో అయినామాకు చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు క్వారీలలో 33% రిజర్వేషన్ కల్పించాలని ప్రమాదశాత్తు బీమా లను ఇవ్వాలన్నారు పార్టీలకతీతంగా ఈనెల 28వ తేదీ పుంగనూరులో జరుగు వడ్డెర గర్జనను విజయవంతం చేయాలన్నారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీవడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు హేమచంద్ర వైస్ ప్రెసిడెంట్ వాలి ఈశ్వర్ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు సాతల సుబ్రమణ్యం మండలాధ్యక్షుడు వెంకటరమణ చౌడేపల్లి మండలం ఉపాధ్యక్షుడు జై కుమార్ కమిటీ సభ్యులు ఆదినారాయణ నాగప్ప గంగాధర్, మహేష్, దేవరాజు, శ్రీనివాసులు, వెంకటరమణ, రామసంద్రం మండల అధ్యక్షుడు రెడ్డప్ప పాల్గొన్నారు.

## రజనీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండ లంలోని రామాపురం ఎస్టీ కాలనీకి చెందిన రజనీ కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని ఒకే కుటుంబంలో ఒకరు చనిపోవడం ఇద్దరు గాయపడడం జరగడంతో ఆ కుటుంబం ఆగమ్యగోచరంలో పడిపోయింది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత యానాద సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా గణిత స్థిరాంకంపై జూ డే



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వృత్తపరిధికి, వ్యాసానికి గల నిష్పత్తి గణిత స్థిరాంకం అంతర్జాతీయ (పై) జూ డే మార్చి 14వ తేదీ డీ.ఎం. పురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పై విలువ అంతం కానీ, ఆవర్తనం కానీ కానటువంటి దశాంశ విలువ అని ఒక మనిషి ఆపకుండా పై విలువ 6.4 బిలియన్ స్థానాలు చెప్పాలంటే 133 సంవత్సరాలు పడుతుందని గణిత ఉపాధ్యాయులు రంజిత్‌పై స్థిరాంకం గూర్చి తెలిపారు. వృత్త పరిధికి వ్యాసానికి గల నిష్పత్తి జూ అని విద్యార్థులు స్కూల్ బ్యాగ్ లు, భోజన ప్లేట్‌ల సాయంతో ప్రదర్శన చేశారు. 1737 సంవత్సరంలో ఆయిలర్ ఈ స్థిరాంకాన్ని ఉపయోగించారని మన ఆర్యబట్ట పై(జూ) కి కచ్చిత విలువ ముందే చెప్పారని తెలిపారు.గణిత స్థిరంకాలలో పై కి ప్రత్యేక స్థానం ఉందని నిజ జీవితం లో కూడా మంచి అంతం కాకూడదు చేదు ఆవర్తనం కారాధనే నైతిక విలువని భోధిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా వ్యాయామ సంచాలకులు తిరుమలరాజు తన కుమారుదు రూపేష్ జన్మదినోత్సవం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు భోజనం, స్వీట్ల పంపిణీ చేశారు. 15దశాంశస్థానాల వరకు పై విలువని విద్యార్థులు ప్రదర్శించారు.కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, వ్యాయామ సంచాలకులు తిరుమలరాజు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న కుమారధార తీర్థ ముక్కోటి శుక్రవారం ఘనంగా జరిగింది. కుమారధార తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా తీర్థానికి విచ్చేసిన భక్తులకు శ్రీవారి సేవకుల సహకారంతో పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, తాగునీరు అందించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం భక్తులు ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. కుమారధార సందర్భంగా మార్గంలో చేసిన ఏర్పాట్లను అన్న ప్రసాదం, ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవ, పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించారు.

**ప్రాశస్త్యం....** వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు. శ్రీ వేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది. పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురిని సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు కుమార స్వామి వారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.







# తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామి వారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన జీయర్ స్వామి, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ఎలక్ట్రానిక్ కాటాల్లో... రేషన్ డీలర్ల చేతివాటం

(మొదటిపేజీ తరువాయి)

కూడా రేషన్ డీలర్లు ఇచ్చిన ముడుపులతో కొనుగోలు చేసినవే అధికారులు సిబ్బంది రేషన్ దుకాణాలను మొక్కుల డిగా తనిఖీలు చేసిన పాపాన ఇంతవరకు పోలేదు. ఇది డీలర్లకు వరంగా మారింది. దుకాణాలకు వచ్చిన సరుకులు రేషన్ కార్డుదారులకు సక్రమంగా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం కూడా. సంబంధిత అధికారులకు బాగా తెలుసు, బియ్యము ఇతర సరుకులు అక్రమంగా రవాణా చేసే స్మగర్లతో చేతులు కలిపిన మెజార్ట్ డీలర్లు బియ్యాన్ని ప్రజలకు అందివ్వకుండా నేను నేరు మార్గాల ద్వారా తరలించ వలసిన చోటికి ప్రతినెల తరలిస్తున్నారు. ఈ విషయం కూడా అధికారు లకు ఎంతో బాగా తెలుసు. అయినప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందవలసిన సరుకును తూకాల్లో కోత విధిస్తూ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారు ఇదేమి అన్యాయమని ఎవరైనా నిలదీస్తే మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోమని కొంతమంది డీలర్లు ప్రజలపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. కొంతమంది డీలర్లు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారంటే దాని వెనుక ఎవరున్నారో చెప్పకనే తెలిసిపోతుంది. ఓజిలి మండ నెంబర్ దాదాపు 99శాతం పైగా దుకాణాల్లో ఈ తతంగమే నడుస్తుంది. హక్కులు కమిషన్ల కోసం పోరాడే డీలర్లు ప్రజల నోరు కొట్టడం దారుణం దీనికి కొంతమంది అధికారులు మరి కొంతమంది సిబ్బంది వంత పాడడం విచితం ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరగకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటికీ ఫలితం మాత్రం ఎక్కడ కానరావడం లేదు ముఖ్యమంత్రి ఆశయాలకు ఆదేశాలకు కొందరు అధికారులు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు రేషన్ దుకాణాలు కనీసం మొక్కుబడిగా తనిఖీ చేయకపోవడం వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది ఫిర్యాదులు వస్తేనే రేషన్ దుకాణాలు తనిఖీ చేస్తామని చెబుతున్న అధికారులు ముడుపులు దండుకోవడంలో మాత్రం అందరి కంటే ముందు ఉంటారు. రేషన్ దుకాణాల నుంచి స్వగర్ల నుంచి నెలవారి మురుపులు ఎంత తీసుకుంటారు అనే విషయం త్వరలో బట్టబయలు కానుంది. ముడుపుల వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే వివరాలు త్వరలో తెలుస్తాయి ఈ ముదుపుల విషయంలో తిలాపాపం తల పిడికెడు అనే చందంగా చాలా కాలంగా కొనసాగుతుంది.

**తూకంలో మోసం...** ఓజిలి మండల పరిధిలోని పలు దుకాణాల్లో డీలర్లు తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు కార్డుదారులు ఆరోపిస్తున్నారు. ఈపాసలో వేలిముద్ర వేశాక కాంటబాట్లు పెట్టి తూకాలు వేస్తున్నారు. రెండు నుంచి మూడు కేజీల బియ్యం తరుగు వస్తుందని పలువురు కార్డుదారులు వాపోతున్నారు. మండలస్థాయిలో ఆర్ఐ, పౌరసరఫరాల డీటీ, తహసీల్దారుతో పాటు తదితరులు ప్రతినెలా నిర్ధిష్ట సంఖ్యలో చౌక దుకాణాలను తనిఖీలు చేయాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో ఎక్కడ నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. అవకతవకలు జరిగితే ఏ కేసు నమోదు చేయాలి. సమయపాలన పాటించని దుకాణాలపై వరుసగా మూడుసార్లు కేసు నమోదయితే సదరు డీలర్‌ను సస్పెండ్ చేయాలి. ఒకవేళ తనిఖీలు చేసేందుకు అధికారులు వస్తుంటే ఆయా డీలర్లకు ముందే సమాచారం అందుతుంది. దీంతో దుకాణాలు మూసివేయడం, రికార్డులను సరి చేసుకోవడం వంటి పనులు చేస్తున్నారు. ఇకనైనా మండలస్థాయిలో ఆర్ఐ, పౌరసరఫరాల డీటీ, అధికారులు రేషన్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాలని ఓజిలి మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎర్రచందనం రక్షణపై
# ఎన్‌బీఏ అంతర్గత సమావేశం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శేషాచలంలోని అరుదైన ఎర్ర చందనం సంరక్షణపై నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మానస సరోవర్ హెూటల్లో అంతర్గత సమావేశాన్ని అథారిటీ చైర్ పర్సన్ అచలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎర్రచందనం వృక్ష సంపదను పెంపొందించడం, ఎర్రచందనాన్ని గ్లోబల్ టెండర్స్ ద్వారా విక్రయించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించడానికి, అక్రమ రవాణాను అరికట్టడానికి అనుసరించాల్సిన విధి విధానాలు, శేషాచలం అటవీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను, జంగిల్ సఫారీ,పర్యాటక అభివృద్ధి వంటి తదితర విషయాలపై రాష్ట్ర స్థాయి అటవీ శాఖ అధికారులతో చర్చించినట్టుగా విశ్వసనీయ సమాచారం.

ఈ సమావేశంలో పిసిసిఎఫ్ చలపతిరావు, రాష్ట్ర బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, కార్యదర్శి రామకృష్ణ, తిరుపతి సర్కిల్ సిసిఎఫ్ సెల్వం, బయోట్రీమ్ స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేందిరన్, జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, క్షేత్రస్థాయి అటవీ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116